నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

జీపీ భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-కడెం

మండలంలోని అంబారిపేట్ గ్రామంలో జీపీ భవన నిర్మాణానికి సర్పంచ్ కొప్పుల లక్ష్మీ లచ్చన్న వార్డు సభ్యులతో కలిసి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండవేని ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి వంశీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి, ఐకెపి సిసి స్వామి, రేషన్ డీలర్ ప్రసాద్, నాయకులు పి.నర్సాగౌడ్, బి.మల్లేష్, పి. భూమన్న, ఎస్.రాజేష్, పి.అంజన్న, గంగన్న పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు కాంగ్రెస్ మద్దతు

నవతెలంగాణ-నార్నూర్

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ తరపున నాయకులు అజ్మీరా శ్యాం నాయక్ మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చిన్న ఉద్యోగం చేసే వారి సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు లోఖండే దేవ్‌రావ్, జాకిరుల్లాఖాన్, ఆడే దిగంబర్, నిసార్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యమే సమ్మెకు కారణం

- డిమాండ్లు పరిష్కరించకుంటే సమరమే
- అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జయలక్ష్మి



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, వేదికపై జయలక్ష్మి, ఇతర నాయకులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని పదేండ్లలో ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు అందజేసినా పట్టించుకోలేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మీ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన అంగన్‌వాడీల సమ్మె పోరు సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత పద్దెనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకుండా అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడి రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో వెంటనే చర్చలు సాగించి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ మంత్రి సత్యవతిరాథోడ్, రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న జాయింట్ మీటింగ్ ఏర్పాటుచేసి ఇచ్చిన హామీలను విస్మరించి అంగన్‌వాడీలకు నమ్మక ద్రోహం చేశారని తెలిపారు. ఈ విధానాల కారణంగానే అంగన్‌వాడీలు పోరాట బాటపట్టారని గుర్తుచేశారు. బతకడానికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అడిగితే చావు ఖర్చులకు ఇచ్చే జీఓలను తీసుకురావడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చి సమ్మె విరమణకు కార్యచరణ రూపొందించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో డిమాండ్ల సాధన కోసం సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని, పీఎఫ్,ఐఎస్ఐ, పెన్షన్, ఇన్సురెన్సు సౌకర్యం కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, అంగన్‌వాడీ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వేతనంలో సగం పెన్షన్‌గా నిర్ణయించి ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10లక్షలు అందజేయాలని స్పష్టం చేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సీఐటీయూ, అన్ని కార్మిక సంఘాలు మద్దతు, సంఘీభావాన్ని తెలియజేస్తున్నాయని తెలిపారు. మంత్రి హరీష్‌రావు అంగన్‌వాడీల సమ్మెను అపహాస్యం చేసేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. అంగన్‌వాడీలను గుర్రాలను తొక్కించిన చంద్రబాబు పరిస్థితి ఏమైందో ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లా కలెక్టరేట్ల ముట్టడి సందర్భంగా అంగన్‌వాడీ సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల పోరాటం వేతనాల సాధనకోసమే కాకుండా పేద ప్రజల పౌష్టికాహార సమస్యగా అభివర్ణించారు. ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రావు, కార్యదర్శి కూరపాటి రమేష్, అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కె.సునీత, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమోల్ల కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్, లింగాల చిన్నన్న, సహాయ కార్యదర్శి ఎస్.నవీన్, నాయకులు డి.సునీత, రత్నమాల, జె.సుభద్ర, గంగమ్మ, పార్వతి పాల్గొన్నారు.



సభలో భారీగా పాల్గొన్న అంగన్‌వాడీలు

ముస్లిం యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం



నవతెలంగాణ-జన్నారం

ముస్లిం యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి(మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు) సందర్భంగా గురువారం ఉర్దూ పాఠశాల వద్ద రక్తదానం చేశారు. యువకుల నుంచి సేకరించిన రక్తాన్ని తలసేమియా, గర్భిణులకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అందజేస్తామని డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు అబ్దుల్ రహీం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఎంపిటిసి రియాజుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ అజహార్, వార్డ్ సభ్యులు అబ్దుల్ రఫీక్, సాదుపాషా, యూత్ సభ్యులు సల్మాన్, సోహెల్, శ్రీనివాస్, అజ్మత్‌ఖాన్, మజాహర్, మోహిత్, సలీం, ఆరిఫ్, జుబేర్ పాల్గొన్నారు.

కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని దుప్పాపూర్ ఘాట్ సెక్షన్ వద్ద నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని దళిత హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్ అన్నారు. గురువారం వంతెనను పరిశీలించారు. భారీ వర్షంతో వంతెన కొట్టుకుపోవడం వల్ల లోతు గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రెండు రోజుల క్రితం ఉట్నూర్ నుండి గాదిగూడ వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు డ్రైవర్ చొరవతో ప్రమాదం తప్పిందన్నారు. ఇప్పటి కైనా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొత్త వంతెన నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-జన్నారం

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటీయు మండల అధ్యక్షులు కె.బుచ్చయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షురాలు వసంత అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో సమ్మె చేపట్టారు. వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి చేపూరి లక్ష్మి, సహాయ కార్యదర్శి జుంబర్తి లక్ష్మి పాల్గొన్నారు.

మైనార్టీ సోదరుని అన్నదానం



నవతెలంగాణ-నార్నూర్

గణేష్ నిమజ్జనం సందర్భంగా మైనారిటీ సోదరుడు షేక్ షాదుల్లా తాడిహత్నూర్ గ్రామంలో సార్వజనిక్ గణేష్ మండపంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆయనను అభినందించారు. అనంతరం లడ్డూ వేలం పాట నిర్వహించారు. నిమజ్జనంలో సర్పంచ్ రాథోడ్ మధుకర్, వైస్ ఎంపిపి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ విష్ణు, గ్రామ పెద్దలు జాదవ్ బాబు, గణేష్ రాథోడ్, జాదవ్ పరశురామ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అక్టోబర్ 4 నుండి జరిగే సమ్మెలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-తాండూర్

ఎనిమిది గంటల పని విధానం, పెన్షన్ వర్తింపు, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితర డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 4 నుంచి సమ్మెను చేపడుతున్నట్లు ఆల్ ఇండియా నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డక్‌సేవక్ ఎఫ్ఎంపీఓ కార్యదర్శి అబ్దుల్ హుక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మెలో తపాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి



కెరమెరిలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ జాఫర్

నవతెలంగాణ-కెరమెరి

భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ జాఫర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో భగత్‌సింగ్ 116వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులో ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ కెరటం భగత్‌సింగ్ అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యం పరిచడంలో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. భగత్‌సింగ్ ఆశయ సాధనకు ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోహర్లే రాంచందర్, మండల నాయకులు నాందేవ్, తిరుపతి, వినేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి స్వతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్ అన్నారు. గురువారం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 116 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెస్రం భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమ తరంగంగా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. నేటి విద్యార్థులు, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కనకే దత్తు, ఎస్డీ ఆరిఫ్, బొనే ప్రథం, ఎల్ రోషన్, సురేష్, గోపి, గోపాల్, నాగరాజ్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ దేశం బ్రిటీష్ బానిసత్వంలో మగ్గుతున్న సమయంలో ప్రతి ఒక్క యువకుడు స్వతంత్ర పోరాటంలో పాల్గొనాలని భగత్ సింగ్ పిలుపునిచ్చాడని అన్నారు. ఆనాడు కోర్టులో బ్రిటిష్ జడ్జి మీద బాంబుతో దాడి చేసి తప్పించుకునే మార్గం ఉన్నా కూడా తాను పారిపోకుండా ఉరికంబం ఎక్కాడని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తి ప్రదాత అయిన భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నిఖిల్, పవన్, సునిల్, సోనేరావ్, జ్ఞ్యానేశ్వర్, అక్షయ్ పాల్గొన్నారు

కడెం : భగత్‌సింగ్ జయంతిని దిల్దార్‌నగర్‌లో యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ ప్రెసిడెంట్ పులి లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్, అక్షయ్ కుమార్, రాజు, బుర్ర రాజారమేష్, విడిసి చైర్మన్ సబ్బవేణి నర్సయ్య పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి



కడెం : దిల్దార్‌నగర్‌లో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద యువకుల నివాళి

ఆర్‌కే ఓసీపీని సందర్శించిన జీఎం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆర్‌కె ఓసీపీని ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సాగాలని తెలిపారు. అనంతరం కోల్ వాషర్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, ఆర్‌కె ఓసి ప్రాజెక్టు మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.మహేందర్, సీనియర్ సర్వే ఆఫీసర్ ఎం.శేఖర్ పాల్గొన్నారు.



శోభాయాత్రలో కలెక్టర్, ఎమ్మెల్యే

భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వినాయక నిమజ్జన కార్యక్రమానికి ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేపట్టామని, శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని శిశుమందిర్‌లో హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన సార్వజనిక్ శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జోగు రామన్న, ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి, విశ్వహిందూ రాష్ట్ర సంఘటన మంత్రి యాదిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఆర్డీవో స్రవంతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో శోభాయాత్ర ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక శోభయాత్రను నిర్వహిస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా కొనసాగేలా నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ శోభ యాత్రను ముందుకు కొనసాగించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ముందుకెళ్లాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు గణేష్ నిమజ్జన ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం మొత్తం 1600 గణేష్ మండపాలు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో 350 గణపతులు ఇవాళ నిమజ్జమవుతాయని తెలిపారు. పోలీస్‌బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హిందు ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

అంగన్వాడీల వంటావార్పు



నవతెలంగాణ-తాండూర్

సమ్మెలో భాగంగా అంగన్వాడీలు 18వ రోజు గురువారం వంటావార్పు చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ముందు వంటలు చేసి బాటసారులకు వడ్డించారు. ప్రజలతో వారి సమస్యలు చెప్పుకున్నారు. 45 సంవత్సరాల నుండి ఐసిడిఎస్‌లో చాలీచాలని వేతనాలకు పనిచేస్తున్నామని తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమం కోసం పాటుపాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలివ్వాలని కోరారు.

జన్నారం : అంగన్వాడీలు గురువారం పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, సిఐటియు మండల అధ్యక్షులు నసీమా బేగం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించే వరకు దీక్ష విరమించబోమని స్పష్టం చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జమున, స్వరూప, సుజాత, జయలక్ష్మీ, కృప పాల్గొన్నారు.

త్వరలో లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు

నవతెలంగాణ-కడెం

మండలంలోని లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫీక్ అహ్మద్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి తెలిపారు. గురువారం హరిత రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్నేండ్లుగా ఎదురు చూస్తున్న లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి ప్రభుత్వం అటవీ శాఖకు రూ.83లక్షలు చెల్లిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పథకానికి సంబంధించిన పనులకు టెండర్ పిలుస్తారని పేర్కొన్నారు. కోటీ73లక్షలతో కన్నాపూర్ ఆర్అండ్‌బి రోడ్డు నుండి చిన్న క్యాంపు మీదుగా వకీల్‌నగర్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైందని తెలిపారు. వారి వెంట సర్పంచులు కొండాపురం అనూష లక్ష్మణ్, లావణ్య తిరుపతి, విజయ రాజన్న, ,మాజీ సర్పంచ్ రాజలింగు, సోషల్ మీడియా అధ్యక్షులు ఎండి హసీబ్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు రవి, తిరుపతిరెడ్డి, శంకర్ ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
2
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామానికి చెందిన మాడూరి పెద్ద మల్లేష్ బుధవారం గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని గురువారం విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి పరామర్శించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి నవ్వుతూ మాట్లాడేవాడని అన్నారు. గ్రామంలో మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమైందని అన్నారు. ఆయన కుమారుడైన రమాకాంత్‌ను ఓదార్చి ధైర్యాంగా ఉండాలన్నారు.




పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పిడుగు సంజీవ్‌రెడ్డి, కేదారేశ్వరరెడ్డి, తలమడుగు సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, పల్లి(కె) సర్పంచ్ రమేష్‌రెడ్డి, అర్లి(కె) సర్పంచ్ నారకిస్టు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మెన్ ఆసం రవి, మేకల రవికాంత్, మాల సంక్షేమ సంఘం నాయకులు నేతుల గంగన్న, ఆనంద్ ఉన్నారు.

ట్రాక్టర్ బ్రాండ్ పత్తిపంట ఉత్పత్తులపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-నార్నూర్

ట్రాక్టర్ బ్రాండ్ పత్తి పంటల ఉత్పత్తిపై కంపెనీ ఎగ్రీక్యూటివ్ సీడ్స్ ఇండియా లిమిటెడ్ వారి అధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో వ్యవసాయ పొలంలో రైతులతో కలిసి పత్తి పంటను ఏరియా సెల్ ఆఫీసర్ రాథోడ్ లక్ష్మణ్ కంపెనీ అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్నటువంటి వాతావరణం పరిస్థితు దృశ్య పత్తి పంటలో వచ్చే రసం పిలిచే పురుగు నివారణ కోసం షిన్వా తదితర మందుల ఉపయోగాలపై వివరించారు. రైతులు తమ పంటల దిగుబడి కొరకు కంపెనీ అధికారుల సలహాలు సూచనలు తీసుకోని పురుగుమందును వాడుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో కంపెనీ సేల్స్ రిప్రజెంటేటివ్ అంతర్వేది మనీష్, రాథోడ్ మహేష్, అంతర్వేది సంతోష్, రైతు జాదవ్ దత్తు ఉన్నారు.



టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టెట్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాలలో జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ పేపర్-2 ఉత్తీర్ణులైన వారికే పదోన్నతులు ఇవ్వాలని, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఈ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం పున:సమీక్షకు వెళ్లాలని కోరారు. 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత కావాల్సిన అవసరం లేదని ప్రభుత్వం 2015లో జారీ చేసిన జీఓ 36లో పేర్కొన్నారని అన్నారు. ఇదే విషయాన్ని టెట్ నోటిఫికేషన్‌లో కూడా తెలియజేశారని అన్నారు. టెట్ అనేది ఉపాధ్యాయ నియామకాలకు కేవలం అర్హత పరీక్ష మాత్రమేనని ఆయన అన్నారు. అదేవిధంగా పండిత, పీఈటీ పదోన్నతుల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అప్‌గ్రేడ్ అయిన 10,479 పండిత, పీఈటీ పోస్టులకు ఈ షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతులకు చర్యలు తీసుకోవాలని, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన రూ.5,571 పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి ఈ షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గత 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థకు నష్టం చేయకూడదని అన్నారు. మల్టీ జోన్-2లో నిలిచి పోయిన పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఎఫ్ఏసీ ఎంఈఓల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇటీవల పీజీ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందిన వారిని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.శ్రీకాంత్, ఎం.జలంధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బేర దేవన్న, ఆర్.సుజాత, సురేష్ వైద్య, రంగినేని రామారావు, ఏ.భూపతిరెడ్డి, కుడ్మేత భీమ్‌రావు, గంద్రత నారాయణ, జిల్లా నాయకులు వై.రాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో ఆశాల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆశ వర్కర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆశ కార్యకర్తలు చెవిలో పువ్వులు పెట్టుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం సంఘీభావం తెలియజేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కారం చేసే విషయంలో మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. గత నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వీరి డిమాండ్లను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్లను పరిష్కారం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లతో కలిసి ప్రగతి భవనం ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు భూపాల్, ఈశ్వరరావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ కుమార్, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాత, జ్యోతి, లక్ష్మి, ప్రేమలత, స్వప్న, మాధవి, పద్మ, సునీత పాల్గొన్నారు.



104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, ఈ కమిటీ తొందరగా తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని అన్నారు. అదే విధంగా ఎన్‌హెచ్ఎం అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా 104 ఉద్యోగుల సమన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో 104 ఉద్యోగులు సమ్మె చేయటానికి కూడా సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో సురేందర్ పుష్పాల, సావిత్రి, లలిత, విజయ్, రాజరెడ్డి, సుభాష్ ఉన్నారు.

పట్టణంలో 48 అడుగుల భారీ వినాయకుడు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగా కుమార్ జనతా గణేష్ మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 48 అడుగుల భారీ గణనాథుడు నిమజ్జనమైతున్నాడు. 80శాతం మట్టితో ఈ భారీ గణేశున్ని ఏర్పాటు చేసినట్టు నిర్వహకులు తోట పరమేశ్వర్ తెలిపారు. వినాయకుడిని ప్రతిష్టించిన చోటే నిమజ్జనం చేయడం ఇక్కడ విశేషం. భారీ గణనాథుడు నిమజ్జనం కావడానికి 48 గంటల సమయం పడుతుందని తెలిపారు.

రూ.లక్షా2వేలకు లడ్డు సొంతం చేసుకున్న ముస్లిం

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కుమార్ జనతా గణేష్ మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 48 అడుగుల భారీ గణపతి లడ్డుని గురువారం వేలం వేశారు. ఈ 21 కేజీల లడ్డుని దక్కిచుకునేందుకు ఔత్సాహికులు పాల్గొనగా వేలంపాట హోరాహోరీగా సాగింది. రూ.5 వేల నుంచి ప్రారంభమైన ఈ వేలం చివరకు పట్టణంలోని మహాలక్ష్మీ వాడకు చెందిన ముస్లిం యువకుడు షేక్ అసిఫ్ రూ.లక్ష 2వేలకు దక్కిచుకున్నాడు. అనంతరం యువకుడిని మండప సభ్యులు శాలువాతో సన్మానించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని భీంసరి గ్రామ సమీపంలోని వాగులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. రూరల్ ఎస్సై ముజాహిద్ తెలిపిన వివరాల ప్రకారం... వినాయక నిమజ్జనోత్సవానికి గురువారం గ్రామస్తులు వాగు వద్దకు వచ్చారు. అదే సమయంలో మృతదేహం తెలుతూ కనిపించింది. వెంటనే వారు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మృతదేహాన్ని బయటకు తీయించారు. అప్పటికే పూర్తిగా కుళ్లినట్టు ఉంది. రెండు మూడు రోజులుగా ఎవరైన కనిపించని వ్యక్తుల కుటుంబీకులు రూరల్ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

బాలసదన్ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-నిర్మల్

మిషన్ వాత్సల్య స్కీమ్‌లో భాగంగా అనాధ పిల్లలు, రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు ఆవాసం కల్పించుట కొరకు బాలసదన్ కొత్త భవనాన్ని స్థానిక నిర్మల్ పట్టణంలోని శరద్ మహల్ కాలనీలో గురువారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి భవన నిర్మాణానికి భుమిపూజ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-ఉట్నూర్

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు, ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఎంకా గ్రామానికి చెందిన ఇరుమల్ల లక్ష్మి(36) గత రెండు సంవత్సరాల నుంచి కడుపునొప్పితో బాధపడుతుంది. ఈ క్రమంలో మృతురాలుకు బుధవారం మళ్లీ కడుపునొప్పి తీవ్రంగా కాగా మండలంలోని శ్యాంపూర్ గ్రామంలోని ఓ ప్రయివేట్ ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించుకుంది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. భర్త నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మనోహర్ తెలిపారు.

రూ.లక్షా51వేలకు లడ్డూ వేలం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం నిమజ్జనం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 350 గణపతులు నిమజ్జనం కానున్నాయి. ఇందులో భాగంగా నవరాత్రుల్లో పూజలు చేసిన లడ్డూలను వేలం వేశారు. పట్టణంలోని రుద్రాక్ష గణేష్ మండలంలో లడ్డూ వేలం వేయగా రూ.1.51లక్షలకు సాయికిరణ్‌గౌడ్ దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు ఇదే అత్యధికంగా ధర పలికిన లడ్డూ కావడం విశేషం.

రూ.20వేల బహుమతులు అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు గణేష్ మండల్ ఆధ్వర్యంలో వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన మహిళలకు, యువతులకు బహుమతులు అందజేశారు. తన వంతు సాయంగా మాజీ కౌన్సిలర్ గుంజెట్టి సుభద్రబాయి రూ.20వేలను మున్నూర్ కాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాళ్ల విఠల్, కలాల శ్రీనివాస్‌లకు అందజేశారు. వాటితో మహిళలకు బహుమతులు అందజేశారు.





నిర్మల్ : నిర్మల్‌లో శోభాయాత్రలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

బై బై గణేశా..!

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హైదరాబాద్ తరహాలో ఆదిలాబాద్ జిల్లాలో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిమజ్జనం వేడుకలు అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు బ్యాండ్లు, డిజె, గుస్సాడీ వంటి ఏర్పాట్లు చేశారు. జిల్లాలో శోభాయాత్ర ఘనంగా జరుగుతుండగా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిచ్చారు. పోలీసుల భారీ బందోబస్తు నడుమ శోభాయాత్ర శోభాయామానంగా సాగింది. సెల్ఫీలు, వీడియోలు, ఫొటోస్ దిగుతూ ఎంజాయ్ చేశారు. అలాగే ఆయా మండపాల వద్ద నవరాత్రి పూజలు అందుకున్న లడ్డూలను వేలం వేశారు. ఈ లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు, ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలో గణేష్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనే ఘనంగా గణేష్ వేడుకలు నిర్వహిస్తారు. గణేష్ విగ్రహాలను పెన్‌గంగలో నిమజ్జనం చేశారు.









నిర్మల్ : శోభాయాత్రలో నృత్యం చేస్తున్న మంత్రి, కలెక్టర్



నిర్మల్ : డీస్పీ గంగారెడ్డిని సన్మానిస్తున్న గణేష్ మండలి నిర్వాహకులు



ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉచిత విద్య అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎస్.శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఒకేషనల్ (ఎమ్.ఎల్.టీ.) పూర్తి చేసి ఎస్ఎస్సీలో 60 శాతం లేదా ఇంటర్మీడియట్‌లో 50% మార్కులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన సైన్స్ విద్యార్థులకు బీఎస్సీ కెమిస్ట్రీ కంపెనీ ఉచిత విద్యను అందిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అక్టోబర్ 11న ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు, అర్హతలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం కంపెనీ ప్రతినిధులు ప్రసాద్ 9515660694, రామకృష్ణ, 9121302871, బ్రహ్మ 9154829055 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఫాతిమా కాన్వెంట్‌లో క్రీడా పోటీలు నిర్వహించారు. త్రోబాల్‌లో అండర్ 14, 17 విభాగాలలో బాల,బాలికలకు పోటీలు నిర్వహించగా, 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అదేవిధంగా స్కేటింగ్‌లో అండర్ 11, 14, 17 విభాగాలలో పోటీలు నిర్వహించగా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పి సాంబశివరావు, ఫాతిమా కాన్వెంట్ ప్రిన్సిపల్ సిస్టర్ సాఫల్య, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

కుమురంభీంకు సీనియర్ సివిల్ జడ్జి నివాళి



నవతెలంగాణ-కెరమెరి

పోరాటయోధుడు ఆదివాసి ముద్దుబిడ్డ కుమురంభీంకు సీనియర్ సివిల్ జడ్జ్ యువరాజ్ ఘన నివాళి అర్పించారు. మండలంలోని జోడేఘాట్‌లోని భీం విగ్రహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో నివాళి అర్పించి మ్యూజియం సందర్శించారు. మొదటిసారి జోడేఘాట్‌కు వచ్చిన సీనియర్ సివిల్ జడ్జికి గ్రామస్తులు ఆదివాసీ నాయకులు వారి సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు జోడేఘాట్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కొమరం భీమ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆదివాసీలతో పాటు అన్ని వర్గాలకు ఆయన చేసిన పోరాటం ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో కెరమెరి ఎఎస్పై ఉల్లాస్, గ్రామ పటేల్ పెందొర్ రాజేశ్వర్, మ్యూజియం క్యూరేటర్ దుందేరావ్, కుమ్రం మారుతి, సకబాయి,ఇంద్రబాయి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రభుత్వ కళాశాల లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి మధుకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి హాజరైన మాజీ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ దంపతులకు లెక్చరర్లు మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు నాయిని శ్రీనివాస్, జిల్లా నాయకులు సునీల్, చంద్రయ్య, అమరేందర్, సంతోష్, సరిత, ప్రభాకర్ లెక్చరర్లు పాల్గొన్నారు.

జీవో నెం.8 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా నాయకుడు వెలిశాల కృష్ణమాచారి



నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మధ్యాహ్నభోజన కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాలను చెల్లించేల బడ్జెట్ విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కొత్త మెనూకు అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా పాత మెనూనే కొనసాగించాలని, కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులను ప్రభుత్వమే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్నభోజనం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుర్గం శివరామ్, కార్మికులు ఎర్ర కాంత, రూప, లక్ష్మీ బి.లక్ష్మీ, సత్తమ్మ, బుజ్జక్క, రమాదేవి, రమా పాల్గొన్నారు.

ఆల్టో కారు విజేత పాలే హర్షవర్ధన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సంఘ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆల్టో కారు లక్కీ డ్రా నిర్వహించగా మొదటి విజేతగా (4934) నెంబర్ గల పాలే హర్షవర్ధన్‌కు ఆల్టో కారు దక్కింది. ఒక్కొక్క కూపన్ ధర రూ.250 నిర్ణయించగా భక్తులు లక్కీ డ్రా కూపన్‌ల కొనుగోలులో ఆసక్తిగా పాల్గొన్నారు. లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేయడానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకన్న, మహిళ నాయకురాలు మంగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కార్తీక్, నరసింహ, నిఖిల్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడానికి ప్రతి ఒక్కరు మరో భగత్ సింగ్‌ల పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. శుక్రవారం కార్యాలయంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతం మత్తులో యువత మునిగిపోయేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, భగత్ సింగ్ సాక్షిగా వాటిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయులను అణచివేసిన ఇంగ్లాండ్ వారిపై భగత్ సింగ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. భారతదేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న భగత్ సింగ్ దేశం కోసం తన ప్రాణాలను కూడా లెక్క చేయలేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత పోరాడితే సమాజాన్ని మార్చవచ్చు అనేది ఆయన ద్వారా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు, టీఏజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం రాజ్‌కుమార్, గెడం టికనంద్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ...

భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్రమే లక్ష్యంగా ఉద్యమించారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, నాయకులు ఆవిడపు తరుణ్, ఏకొంకర్ సంజయ్, అనుమాండ్ల సిద్ధార్థ, జశ్వంత్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : భగత్‌సింగ్‌తో స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడె భీమేష్ కోరారు. గురువారం కాగజ్‌నగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో భగత్‌సింగ్ 116వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం భీమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ అతి చిన్న వయస్సులోనే ఉరికంభం కొయ్యను ముద్దాడిన విప్లవ వీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వసాకె సాయికుమార్, నాయకులు నవీన్, పాల్గొన్నారు.



ఆసిఫాబాద్: బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేస్తున్న యువకులు



కాగజ్‌నగర్‌లో భగత్‌సింగ్ జయంతిని నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అధిక ధరలపై వ్యవసాయ అధికారులు స్పందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో రైతులకు వ్యాపారస్తులు అధిక ధరలకు అమ్ముతున్నారని వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ వ్యవసాయ అధికారులు స్పందించడం లేదని వెంటనే స్పందించి ఆయా వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్రికల్లో అధిక ధరలపై కథనాలు వస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారులు స్పందించడం లేదని అన్నారు. వ్యాపారస్తులతో కుమ్మక్కై అధిక ధరలకు వారు అమ్ముతున్న అధికారులు చలనం లేకుండా ఉన్నారన్నారు. పేపర్‌లో కథనం రాగానే తనిఖీలు చేసినట్లు చేసి ముడుపులు రాని దుకాణాలను సీజ్ చేసే ప్రయత్నం చేయడం లేదా అపరాధ రుసుం విధించడం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు నిద్రలేచి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. లేదంటే రైతులకు అనుకూలంగా పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

గణనాథుల లడ్డూలకు భారీ డిమాండ్

నవతెలంగాణ-బెజ్జూర్



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడి వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన లడ్డూలను దక్కించుకోవడానికి భక్తుల్లో పోటీ పెరిగింది. గురువారం ఏటిగూడ గణేష్ మండపంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ.20,500, బెజ్జూర్‌లోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన లడ్డూ వేలంలో రూ.16,900 వేలు పలికింది.

గణేషుడి వద్ద ఉన్న లడ్డూను దక్కించుకుంటే మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో భక్తులు పోటీపడ్డారు.

నేటి నుంచి నిరవధిక సమ్మెలోకి మధ్యాహ్న భోజన కార్మికులు



నవతెలంగాణ-దహెగాం

సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్(సీఐటీయూ) పిలుపు మేరకు గురువారం నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు సంఘం మండల అధ్యక్షురాలు లలిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం నుండి తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కొత్త మెనూను సవరించాలన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్‌కు సబ్సిడీ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు శంకరమ్మ, పార్వతి, లక్ష్మీ పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ, ఆశా కర్యకర్తలు తమ నాయ్యమ మైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతూ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఆశా కార్యకర్తలు 4వ రోజు సమ్మె చేరుకోగా వారికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు చేయాల్సిన విధులను ఇతరులతో చేయిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దర్లికర్ విలాస్, అంగన్‌వాడీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివేణి, మండల అధ్యక్షురాలు శ్రీలత, ప్రధాన కార్యదర్శి మంగళ, జయ, శివాని. ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు ప్రమీల, ప్రధాన కార్యదర్శి అనురాధ, హంస లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా కోటి దీపోత్సవం

నవతెలంగాణ-బెజ్జూర్



మండల కేంద్రంలోని రంగనాయక ఆలయం ప్రాంగణంలో గురువారం అనంత పద్మనాభుడు, రంగనాయక స్వామికి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంత పద్మనాభుడికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. కోటి దీపాలను వెలిగించి ఆరాధించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ చంద్రశేఖర్, పుల్లూరి సతీష్, మిర్యాల వెంకటరమణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల భిక్షాటన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె గురువారం 19వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కాగజ్‌నగర్‌లో భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదని అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజులలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల వినోద, మల్లీశ్వరి, అంగన్‌వాడీలు రజిత, కృష్ణవేణి, సరస్వతి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : తమ డిమాండ్ల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన దీక్ష 18వ రోజు చేరుకుంది. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత 18 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ముట్టడి కార్యక్రమం చేపట్టిన వారిని తొలగిస్తామని బెదిరించడం సరికాదన్నారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ వనిత, ధనలక్ష్మి, మంజుల, భార్గవి, రమ, పద్మ, సునీత, సులోచన పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

పెంచికల్‌పేట్: అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్ నాయకుడు కోరాల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మెకు పార్టీ తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు మధ్యాహ్నభోజనం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమౌళి, ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు అల్లూరి రాజు, కాంగ్రెస్ నాయకులు గణపురం బాపూజీ, బొయిరె బండు, అతహాబేగ్, పుల్గం భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇజ్రాయిల్, సిర్పూర్ మండల అధ్యక్షుడు శంషొద్దీన్ పాల్గొన్నారు.

రెబ్బెన: తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 18వ రోజుకు చేరుకోగా ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి నిర్వహించినా అంగన్‌వాడీ ఉద్యోగులను తొలగిస్తామని భయపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలవకపోవడం అప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కవిత, అంబాల ఓదెలు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్:



పెంచికల్‌పేట్:

మామిడిగూడలో వైద్య శిబిరం

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని మామిడిగూడ గ్రామ పంచాయతీలో కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రవి కిరణ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. జ్వరాలు ఉంటే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపత్ నాయక్, సూపర్ వైజర్ కళావతి, ఏఎన్ఎం రజని కుమారి, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-తాండూర్



మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ముస్లింలు మిలాద్ ఉన్ నబీ పండుగను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా తాండూర్ జామ మసీదులో బుధవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గురువారం ఉదయం మసీద్‌ల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసారి మిలాద్ ఉన్ నబీ గణేష్ నిమజ్జనం ఒకేరోజు రావడంతో ఇరువర్గాల మత పెద్దలు పోలీస్ అధికారులతో చర్చలు నిర్వహించి మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఒకటో తేదీన నిర్వహించేటట్లు నిశ్చయించారు.

బెల్లంపల్లి కేవీకేకు ఉత్తమ శాస్త్రవేత్త పురస్కారం

నవతెలంగాణ-తాండూర్

మారుతున్న పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని విస్తరించేందుకుగాను సహాయపడె వ్యవసాయ విస్తరణలో ఉత్తమ సేవలందించినందుకు గాను బెల్లంపల్లి కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివకృష్ణకు ఉత్తమ శాస్త్రవేత్త పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని విస్తరణ విద్యా సంస్థ(ఈఈఐ) వజ్రోత్సవాల సందర్భంగా ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజులపాటు అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ, పర్యావరణ వ్యవస్థల కోసం కొత్తతరం విస్తరణ విధానాలు అన్న అంశంపై నేషనల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించింది. దీనిలో ప్రధానంగా ఆహార భద్రతకు భరోసా కల్పించడానికి మారుతున్న వ్యవసాయ ప్రాధాన్యతలకు అనుగుణంగా మారే రైతులకు చేయూతనిచ్చే విస్తరణ నిపుణుల సాధికారతపై దృష్టిపెట్టింది. దేశ సుస్థిర అభివృద్ధికి వీలు కలిగించే లాభదాయకమైన వ్యవసాయ పద్ధతుల సెమినార్ నిర్వహించారు. పురస్కారాన్ని డా.సదామతే (పూర్వ ప్రణాళికా సంఘ సలహాదారు), చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా. కోట శివకృష్ణ మాట్లాడుతూ మారుమూల గిరిజన రైతులకు వ్యవసాయ సాంకేతికతను మరింత చేరువ చేసేలా మరిన్ని పరిశోధనలు చేపడతానని తెలిపారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-నస్పూర్

బీజేపీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబెల్లి రఘునాథ్ అన్నారు. గురువారం ఎర్రబెల్లి రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టామని, కరోన సమయంలో కోవిడ్ సోకిన వారికి ఉచితంగా మందులు, చనిపోయిన వారికి ఆర్థిక సాయం, వరద బాధితులకు సాయం, నిరుద్యోగులకు ఉచిత పోలీస్, గ్రూప్స్ శిక్షణ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. మంచిర్యాల ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్రం రమేష్, పానుగంటి మధు, కుర్రే చక్రి, రంగు రమేష్, పులి కిష్టయ్య, నారాయణ, శంకర్, కుర్రే లింగయ్య, ముత్యాల రాయమల్లు, కోట శంకర్, జుమ్మిడి రాజేష్, కొండ వెంకటేష్, అంబాల సాగర్, సిరికొండ రాజు, రూప దేవి, స్వప్నరెడ్డి, సుమలత, కొంతం మహేందర్, బద్రి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు కృషి



నవతెలంగాణ-నస్పూర్

కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తానని మంచిర్యాల ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ అన్నారు. గురువారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నూతనంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్, జేబీసీసీఐ సభ్యుడు జనక్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని, కాంట్రాక్ట్ కార్మికుల వ్యవస్థ దయనీయంగా మారిందని, వారు చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓ 22ను అమలుపరచాలని, వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజులలో శ్రమ దోపిడీకి గురవుతున్న వారి హక్కులకై పోరాడుతానని, జిల్లాలో ఐఎన్టీయూసీని బలోపేతం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా కార్మికుల సమస్యలపై చట్టసభల్లో గళం విప్పే నాయకుడు సెక్రటరీ జనరల్ ప్రసాద్ అని, ఐఎన్టీయూసీ తరపున రామగుండం టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భీం రవి, సింగరేణి కాలరీస్ లేబర్స్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్‌రావు, యూనియన్ నాయకులు కలవేన శ్యామ్, భీం రావు, గరిగే స్వామి, అబ్దుల్ రజాక్, సమ్ము రాజయ్య, జీవన్ రావు, నర్సింగ్, వెంకటస్వామి, చంద్రం, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి, దేవాపూర్ తదితర గ్రామాల్లో గురువారం ఘనంగా వినాయక నిమజ్జనం నిర్వహించారు. కొన్ని ప్రాంతంలో బుధవారం నిమజ్జనం నిర్వహించగా మరి కొన్ని ప్రాంతాల్లో గురువారం నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయా గ్రామాల్లో, కాలనీల్లో గణనాథుడి శోభయాత్ర నిర్వహించారు. ముత్యంపల్లిలోని హనుమాన్ మందిర్ వద్ద గల శ్రీ సాయి యూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉటూరి సాయి కుమార్ రూ.19,016లకు లడ్డూను దక్కించుకున్నారు. దేవాపూర్ శ్రామికనగర్‌లోని మైత్రి గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గంట శ్రావణ్ కుమార్ రూ.83,116లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో కన్నుల పండుగగా గణేశ్ శోభయాత్ర నిర్వహించి నిమజ్జనానికి గోదావరి తీరానికి తరలివెళ్లారు.

టీబీజీకేఎస్ అధ్యక్షుడికి పరామర్శ

రెబ్బెన : తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) అధ్యక్షుడు వెంకట్రావ్ కాలు ఫ్యాక్చర్ అయి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావ్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. వెంకట్రావ్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో చర్చల ప్రతినిధి మంగీలాల్, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ మెడిపల్లి సంపత్, మరో చర్చల ప్రతినిధి సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

నిర్వహణ లోపం.. ప్రాజెక్టుకు శాపం..!

ఇటీవల కడెం ప్రాజెక్ట్ గేటు కూలిపోవడంతో ప్రాజెక్ట్‌లో నీరు ఖాళీ అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఇది మరవక ముందే కేసీఆర్ కలల ప్రాజెక్ట్ కాళేశ్వరం నీటిని గజ్వేల్‌కు తోడేందుకు ట్యాంక్ లాగా ఉపయోగిస్తున్న ఎలంపల్లి ప్రాజెక్ట్ నిర్వహణ అధికారులు గాలికొదిలేశారు. గేట్ల పక్కన ఫిలర్లకు రంధ్రాలు పడి నీరు లీక్ అవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రాజెక్ట్ కట్టి 10 ఏళ్లు కూడా కాక ముందే రంధ్రాలు పడడంపై ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాజెక్ట్ కట్టపై వెలగని లైట్లు, తెగి పోయిన విద్యుత్ వైర్లు, సగం విరిగిన స్వాగత తోరణం, పిచ్చి మొక్కలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- ఎల్లంపల్లి గేట్ల నుంచి లీక్ అవుతున్న నీరు
- ఆందోళన కలిగిస్తున్న పక్కన రంధ్రాలు
- ప్రాజెక్ట్ కట్టపై వెలగని లైట్లు
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం స్వాగత తోరణం



ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్ నుంచి లీక్ అవుతున్న నీరు

నవతెలంగాణ-హాజీపూర్

2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. 2015 వరకు నిర్మాణం పూర్తయింది. అప్పటి నుంచి నీటిని నిలువ చేస్తున్నారు. 62 గేట్లు, 20.175 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల ప్రాజెక్ట్ నుంచి ఎన్టీపీసీకి నీటి అవసరాలకు సరఫరా చేస్తున్నారు. ఎన్టీపీసీ చెరువు నుంచి మంథనీ,పెద్దపల్లి నియోజకవర్గాలకు సాగు నీరు సరఫరా అవుతుంది. వేమునూర్ లిఫ్ట్ నుంచి జగిత్యాల, చొప్పదండి, వేములవాడ, కరీంనగర్ నియోజక వర్గాలకు సాగు నీరు అందిస్తున్నారు. ధర్మారం నంది పంప్ హౌజ్ నుండి కేసీఆర్ నియోజకవర్గం కొండ పోచమ్మ చెరువు వరకు సాగు నీరందుతుంది. గూడెం లిఫ్ట్ ద్వారా మంచిర్యాల నియోజకవర్గానికి సాగు నీరందుతుంది. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కోసం నిత్యం నీటి సరఫరా జరుగుతోంది. కేసీఆర్ కలల ప్రాజెక్ట్ కాళేశ్వరం నుంచి లిఫ్ట్‌ల ద్వారా వేల కోట్ల కరెంట్ బిల్లులతో నీటిని తోడి ఆయన సొంత నియోజకవర్గానికి నీటిని పంప్ చేయడంలో ప్రధానంగా ఎల్లంపల్లినీ ప్రాజెక్ట్ ఒక ట్యాంక్ లాగా ఉపయోగిస్తున్నారు. కానీ ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్ట్ గేట్లు లీక్ అవుతున్నాయి. ఫిల్లర్లకు రంధ్రాలు పడి నీరు చిమ్ముతుంది. రాష్ట్ర అవసరాలకు నీటిని పంపే ప్రాజెక్ట్ నిర్వహణపై నిర్లక్షంవా వ్యవహరించడంపై ప్రజలు మండి పడుతున్నారు.



రోడ్డు పక్కన పడేసిన కరెంటు తీగలు

రంధ్రాలు కాస్త మరింత పెరిగితే..?

ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయి 8 ఏండ్లు అవుతోంది. దానికి ఉన్న 62 గెట్లలో 10 గేట్ల వరకు లీక్‌లు ఏర్పడ్డాయి. అదీ కాక గేట్ల పక్కన ఫిల్లర్లకు రంధ్రాలు ఏర్పడి వాటర్ చిమ్ముతుంది. వాటర్ ప్రెషర్‌తో చిమ్మడంతో రంధ్రాలు పెద్దగైతే ప్రాజెక్ట్ పరిస్తితి ఏంటని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రాజెక్ట్ కట్టపై విద్యుత్ లైట్ల కోసం స్థంబాలు ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్ సరఫరా చేసే వైర్లు రోడ్డుపై పడి లోపలి లోహం బయటకు కనబడుతుంది. ప్రాజెక్ట్ వెల్కమ్ బోర్డ్ సగం కూలి పోయింది. కట్టపై పిచ్చి మొక్కలు పెరిగి నిర్వాహణ అస్థవ్యస్థంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు.



పడిపోయిన ఎల్లంపల్లి స్వాగత తోరణం

ఎండాకాలంలో రంధ్రాలు పూడుస్తా

బుచ్చిబాబు, ఇరిగేషన్ డీఈ ఎల్లంపల్లి ప్రాజెక్ట్

ప్రాజెక్ట్ గేట్ల పక్కన రంధ్రాలు ఏర్పడిన మాట వాస్తవమే. కానీ వాటి ద్వారా ప్రమాదమేమీ లేదు. ఎండాకాలంలో వాటిని పూడ్చి వేస్తాము. గేట్లు తెరిచి మూసే క్రమంలో రబ్బర్లు సెట్ కాక కొంత నీరు లీక్ అవుతుంది.

బోనాలతో అంగన్‌వాడీల నిరసన

నవతెలంగాణ-దండేపల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం బోనాలతో నిరసన తెలిపారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో పని చేస్తు న్నామని, కనీస వేతనం రూ. 26వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌక ర్యం, రిటర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ మండలం అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్న, అనసూర్య మండల ఉపాధ్యక్షులు, పద్మ కోశాధికారి, భాగ్య, సువర్ణ, అరుణ, కళావతి, స్రవంతి, అమృత పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బోనాలు సమర్పిస్తున్న అంగన్‌వాడీలు

యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



నవతెలంగాణ-నస్పూర్

నేటి యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి లక్ష్మణ్ అన్నారు. గురువారం 19వ వార్డులో విప్లవ వీరుడు భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా భగత్ సింగ్ నిల్చారని పేర్కొన్నారు. 12 ఏండ్లకే భారత జాతి విముక్తి కోసం ఉద్యమ ప్రయాణాన్ని ప్రారంభించి 14 ఏండ్లకే భారత స్వతంత్ర సంగ్రామంలోకి వచ్చి 23 ఏండ్ల వయస్సుకే ఉరితాళ్లు ముద్దాడిన మహావీరుడు అని కొనియాడారు. జలియన్ వాలబాగ్ దారుణాలు చూసి రగిలిపోయి బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని సాగించాడని, సహాయక నిరాకరణ ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాడని తెలిపారు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించారని గుర్తు చేశారు. నేటి విద్యార్థులు, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. వారి త్యాగాలను కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తీగల్‌పహాడ్ ఏరియా కమిటీ అధ్యక్షులు ముత్తునూరి మహేష్, కార్యదర్శి అచ్చి హరీష్, కోశాధికారి ముత్తునూరి సాయి కుమార్, నాయకులు భాస్కర్, రాంబాబు, విజయ్, శ్రీధర్, బాపన్న పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని మల్కపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం యోధుడు భగత్ సింగ్ వక్తలు కొనియాడారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటు ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వేములవాడ రమేష్, శ్రీరాముల వెంకటేష్, ఆరోగ్య కార్యకర్త లలిత పాల్గొన్నారు.



కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్



నవతెలంగాణ-నస్పూర్

అక్టోబర్ ఒకటవ తేదీన మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, క్యాతన్ పల్లి మున్సిపాలిటీల పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పాల్గొంటారని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. గురువారం జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయంలో మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పర్యటనకు సంబంధించి మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, సింగరేణి, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో శాఖల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. క్యాతన్‌పల్లి, మందమర్రి మున్సిపాలిటీల్లో పర్యటించి సుమారు రూ.250 కోట్లతో అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. రూ.500 కోట్లతో మందమర్రి మండలం శంకర్పల్లి వద్ద పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజ, రూ.40 కోట్లతో 13వేల గృహాలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ప్రారంభోత్సవం, రూ.29.68 కోట్లతో మందమర్రి పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన రూ.25 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులతో మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, మున్సిపల్ శాఖ ద్వారా మంజూరైన రూ.20 కోట్లతో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు భూమి భూమి పూజ చేస్తారన్నారు. రామకృష్ణాపూర్ - మందమర్రి పట్టణాల మధ్యలో కాశీ నగర్ వద్ద రూ.8 కోట్లతో పాలవాగుపై నిర్మించే బ్రిడ్జ్‌కు భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు సమన్వయతో పనిచేయాలని, రోడ్ షో, సభలు, కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇంటింటికి తిరుగుతూ ప్రజల మద్దతు కోరిన ఆశాలు



నవతెలంగాణ-మందమర్రి

సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తలు తమ ఉద్యమాన్ని ఉధృతం చేసేలా ప్రజల మద్దతు కోరుతున్నారు. సమ్మెలో భాగంగా గురువారం 4వ రోజు మందమర్రిలో ర్యాలీ నిర్వహిస్తు ఇంటింటికి తిరుగుతూ పువ్వులు అందిస్తు తమ పోరాటానికి ప్రజలు సహకారం, మద్దతు ఇవ్వాలని కోరారు. అదే విధంగా బీఆర్ఎస్ నాయకులకు సైతం పువ్వులు అందిస్తు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్‌కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే అందరి బతుకులు మారి బంగారు భవిష్యత్తులోకి అడుగు పెడతామనుకున్న కార్మికులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలందరికీ నిరాశే ఎదురైందన్నారు. ఏ ఒక్కరూ కూడా సంతోషంగా లేరని, కేవలం కొంతమంది మాత్రమే ఈ బంగారు తెలంగాణ పేరుతో సుఖ పడుతున్నారన్నారు. పని భారం, పనికి భద్రత లేకుండా చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక వర్గాన్ని ప్రభుత్వం మొదటి నుండి చిన్న చూపే చూస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం రోడ్లపైకి వచ్చి సమ్మెలు, నిరసనలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా ముందుకు రావాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా మలిచి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవిత, సబిత, లక్ష్మి, శ్యామల, రాధ, రూప, మంజుల, స్వరూప పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ కానుకగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చీరలను పంపిణీ చేశారు. గురువారం వార్డు నెంబర్ 13, 14, 15, 19, 22, 24, 25లో మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రేమ్ సాగర్ రావు ప్రజలకు అందుబాటులో ఉంటారని, వరదల సమయంలోనూ అధికారులు ఎవరూ స్పందించకపోయినా సామాజిక సేవే లక్ష్యంగా పనిచేశారని గుర్తు చేశారు. వేసవి సమయంలో నీటి ఎద్దడి తీర్చేందుకు ట్రస్టు ద్వారా ట్యాంకులను ఏర్పాటు చేసి గోదావరి నీటిని అందించారని తెలిపారు. కరోనా సమయంలో కూడా సేవలు అందించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిరిమిల్ల వేణు, తెలుగు లావణ్య, గెల్లు రజిత, బొద్దున సంధ్యారాణి, నాయకులు తాళ్ల సంపత్ రెడ్డి, బత్తుల వెంకటస్వామి, నాయకురాళ్లు మాసు సుమలత పాల్గొన్నారు.

అక్టోబర్ 1న ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ ఎంపిక పోటీలు

తాండూర్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అండర్-14, 17 సంవత్సరాల వయస్సు గల బాల, బాలికలకు మంచిర్యాలలోని ట్రినిటీ హైస్కూల్‌లో జిల్లాస్థాయి సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పరిమళ పేర్కొన్నారు. కావున జిల్లాలోని అన్ని పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులు ఎవరి కిట్టును వారే తెచ్చుకోవాలని చెప్పారు. భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఆధార్ కార్డ్, బోనఫైడ్ తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. క్రీడా కారులు వైట్ యూనిఫామ్‌లో రాగలరు. అక్టోబర్ 1 ఉదయం 9 గంటలకు ట్రినిటీహై స్కూల్‌లో పీఈటీ రవికి రిపోర్ట్ చేయగలరని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. కార్మికులకు కోడిగుడ్ల బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సమ్మెకు దిగిన మధ్యాహ్నభోజన కార్మికులు

నవతెలంగాణ-రెబ్బెన

మధ్యాహ్నభోజన పథకం కార్మికులు సమస్యలు సరిష్కరించాలని నిరవధిక సమ్మెను చేపట్టారు. గురువారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెలో కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ పెరిగిన వేతనాలను మధ్యాహ్నభోజన కార్మికులకు వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, కొత్త మెనూకు అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా పాత మెనూనే కొనసాగించాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులకు పెరిగిన వేతనాలకు బడ్జెట్ విడుదల చేయాలన్నారు. అవసరమైన గ్యాస్‌కు ప్రభుత్వమే పూర్తి సబ్సిడీ, గుర్తింపు కార్డులు, ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు, మధ్యాహ్నభోజన పథకం యూనియన్ కార్యదర్శి పాగిడి మాయ పాల్గొన్నారు.

గంజాల్‌లో డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణీ

నవతెలంగాణ-నిర్మల్

సోన్ మండలం గంజాల్ గ్రామంలో 42 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గురువారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశం చేయించారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారుల సొంతింటి కల నిజమైందని అన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల4వేల చొప్పున ఖర్చు చేశామని, దీన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. విద్యుత్, నీటి వసతి, సీసీ రోడ్లు, డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు నూతన గృహ ప్రవేశం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. సొంతిల్లు లేని పేదల కల సాకారమైందని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన ఇండ్లలో ఏమైన అసౌకర్యాలు కలిగితే పరిష్కరించడానికి అన్ని శాఖలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మొత్తం 42 ఇల్లు పూర్తి చేశామని, ఇంకా రెండు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో సోన్ జడ్పిటిసి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినుద్దీన్ పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-ఉట్నూర్



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సేవాదాస్ నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. వినాయక నిమజ్జనంలో స్నేహితులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కటుంబంలో విషాదచ్చాయలు అలుముకున్నాయి. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం... సేవాదాస్ నగర్‌కు చెందిన ఆడ నాగరాజు(23) తన స్నేహితులతో కలిసి బుధవారం రాత్రి వినాయక నిమజ్జనంలో పాల్గొన్నాడు. ఆ యువకుని స్నేహితునితో కలిసి వినాయక చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు బైక్‌పై వెళ్లారు. అంగడి బజార్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కోన్నాయి. ఈ ప్రమాదంలో మృతుడితో పాటు ఆయన స్నేహితుడు, మరి కొందరికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నాగరాజును ఆదిలాబాద్ రిమ్స్‌కు అంబులెన్స్‌లో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు స్థానిక ప్రయివేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తూ, కుటుంబానికి ఆసరగా ఉన్నాడు. వినాయక నిమజ్జనంలో సంతోషంగా ఉన్న ఆ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు శోకసంద్రంలో ఉన్నారు. మృతుడు తండ్రి ఆడ లక్ష్మన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు..

డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తాం

నవతెలంగాణ-దహెగాం

తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వజ్రమ్మ అన్నారు. గురువారం 18వ రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అన్ని రకాల బాధ్యతలు, విధులను నిర్వర్తిస్తున్న తమ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయ, లక్ష్మీ, మమత, రూప, ఈశ్వరి పాల్గొన్నారు.

మొహ్మద్ ప్రవక్త బోధనలు ఆదర్శం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మొహ్మద్ ప్రవక్త చూపించిన బోధనలు ఆదర్శంగా తీసుకోవాలని మసూద్ పేర్కొన్నారు. ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన రచించిన పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహ్మద్ ప్రవక్త ప్రపంచానికే శాంతి సందేశాన్ని తన పవిత్ర గ్రంథం ద్వారా అంకితం చేశారని అన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు ప్రతి ఒక్కరూ స్మరించుకుందామని హితవు పలికారు. ఈ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో అనిల్ రాథోడ్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్, అనిల్ పవార్ పాల్గొన్నారు.

స్ప్రే మందులు వాడేటప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

రైతులు స్ప్రే మందును వాడేటప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీఎంఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆదిలాబాద్ మండలంలోని పొచ్చెర గ్రామంతో పాటు 4 మండలాల్లో వివిధ గ్రామాల్లో ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్లు మాట్లాడుతూ స్ప్రే చేసేప్పుడు మాస్కులు ధరించాలని, కండ్లజోడు పెట్టుకోవాలని సూచించారు. శరీరంపై మందు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బూట్లు వేసుకోవాలని, మందు కొట్టిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కొని స్నానం కూడా చేయమని అన్నారు. స్ప్రే చేసిన కాళీ మందుడబ్బలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా భూమిలో పాతిపెట్టాలన్నారు. చిన్నపిల్లలకు స్ప్రే మందులు అందుబాటులో లేకుండా చూడాలన్నారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. కరోన వైరస్ వ్యాప్తి చెందకుండా రైతులు ముసుగులు ధరిస్తూ, భౌతిక దూరాన్ని పాటించాలని సూచించారు. కరోనా నియమాలు పాటిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పీపీఈ కిట్స్ పంపిణి చేశారు. అవగాహన సదస్సుపై రైతులు గ్రామ సర్పంచ్‌లు సంతృప్తి వ్యక్తపరిచారు. టీఎంఐ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ ప్రసాద్‌తో పాటు ఆదిలాబాద్ పొచ్చెర, గ్రామసర్పంచ్ మమత వెంకట్‌రెడి. అశోక్, రషీద్, విలాస్‌రెడ్డి, లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో రెండో రోజు వినాయక నిమజ్జనాలు కొనసాగాయి. బ్రాహ్మణవాడలోని నవ యువ గణేష్ మండలి వారు నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకుంది. దీంతోపాటు సందీప్ నగర్, కుమరంభీం చౌక్, రావుల వాడ వినాయక నిమర్జనం కార్యక్రమాలు కూడా ఘనంగా నిర్వహించారు.

పల్లెల్లో నిమజ్జనోత్సవాలు

మండలంలోని పల్లెలో నిమజ్జోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వాంకిడి మండలం బోర్దలో బుధవారం నిర్వహించిన వినాయక నిమజ్జనోత్సవంలో భాగంగా చేపట్టిన లడ్డు వేలం పాటలో కోలే ఇస్తారి దంపతులు రూ.25,500 లకు లడ్డు సొంతం చేసుకోగా, గురువారం జరిగిన మరో వినాయక మండపంలో చేపట్టిన వేలం పాటలో లడ్డూను సెండె రాంచందర్, మంజుల దంపతులు రూ.40,016కు దక్కించుకున్నారు.

చెవిలో పువ్వులతో ఆశాల నిరసన

- ఆశా వర్కర్ల యూనియన్‌తో చర్చలు జరపాలి
- సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనందరావు



కెరమెరి

నవతెలంగాణ-కెరమెరి

ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ యూనియన్లతో చర్చలు జరపి వారి సమస్యలు పరిష్కరించేల ప్రభుత్వం చొరువ చూపాలని సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనందరావ్ అన్నారు. గురువారం ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మె న్యాయమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డక ఇంటికో ఉద్యోగం అన్న కేసీఆర్ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రెండు దఫాలుగా పరిపాలిస్తున్న బీజేపీ రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చేప్పి ఇప్పటి ఎలాంటి చర్యలు లేవన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరితో వెట్టిచాకిరి చేస్తున్నాయన్నాని మండిపడ్డారు. పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతకుముందు ఆశా వర్కర్లు చెవిలో పువ్వులతో నిరసన వ్యక్తం చేయగా అంగన్‌వాడీ టీచర్లు ఒంటికాలిపై నిలబడి ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, భారతి, సావిత్రి, పద్మ బాయి, కన్నీ బాయి, కళావతి పాల్గొన్నారు.

రెబ్బెన : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ వెట్టిచాకిరి చేసిన ఉద్యోగ భరోసా లేదని, జీతం తక్కువ విధులు ఎక్కుగా ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశావర్కర్లు ప్రజానేస్తాలని, గ్రామీణ పట్టణ ప్రజల ఆరోగ్యానికి మూల స్తంభాలుగా నిలుస్తున్న వీరికి ఉద్యోగభద్రత, జీవన ప్రమాణాల నాణ్యత కొరబడ్డాయని ఆవేధన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఆశావర్కర్లు ఓ ఇంటి సభ్యురాలిగా పనిచేస్తున్నారని, చాలీచాలని జీతంతో కాలం వెల్లదిస్తున్నారన్నారు. తన ముఖంలో మాత్రం ఎల్లప్పుడు చెదరని చిరునవ్వుతో ప్రతి ఇంటిని సందర్శించి అందరి యోగక్షేమాలు విచారిస్తారని, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన అలవాట్ల గురించి ప్రతిరోజు ప్రజలకు వివరిస్తారన్నారు. సురక్షిత ప్రసవం, తల్లిపాల ప్రాధాన్యం, శిశు సంరక్షణ, వివిధ రకాల వ్యాధుల పట్ల చైతన్యాన్ని పెంపొందిస్తున్నారని ఆయన కొనియాడారు. కోవిడ్ కాలంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా ఆశావర్కర్లు ఇంటింటికి తిరిగి సర్వేలు చేశారని, టీకాలు కూడా వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం పెంచాలని, హెల్త్ కార్డులు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు, అనిత, లలిత, సునీత, సుకన్య, రమాదేవి, భాగ్య పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లతో కలిసి కలెక్టరేట్ ఎదుట నాలుగో రోజు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు జరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 చెల్లించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతోపాటు ఉద్యోగ భద్రత అందించాలన్నారు. ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పదవి విరమణ కల్పించి అన్ని రకాల పథకాలు వర్తింపచేయాలన్నారు. పని భారాన్ని తగ్గించాలని 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపకపోతే భవిష్యత్తులో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు భారతి, సునీత, లక్ష్మి, అనిత, అమత, కవిత, వాణి, లలిత, దేవి, పాల్గొన్నారు.



ఆసిఫాబాద్

బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్న జడ్పీటీసీ

- నేడు నియోజకవర్గానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- మంత్రి కార్యక్రమం ముగిసిన వెంటనే రాజీనామా





నవతెలంగాణ-కాగజ్‌నగర్

అధికారపార్టీ జడ్పీటీసీ దంపతులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది. అధికారపార్టీకి చెందిన స్థానిక నాయకత్వంతో పొసగకపోవడం, ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయినా పట్టించుకోకపోవడంతో ఆ దంపతులు ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. సిర్పూరు(టి) జడ్పీటీసీ నీరటి రేఖ, ఆమె భర్త, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ నీరటి సత్యనారాయణలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు శుక్రవారం నియోజకవర్గానికి రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రానున్నారు. సిర్పూరు(టి) మండలంలోనే పలు పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు చేయనున్నారు. జడ్పీటీసీ హోదా పాల్గొన్న అనంతరం రాజీమాన చేయడానికి సిద్ధమయ్యారు. పార్టీ మారకుండా ఉండేందుకు అధికార పార్టీ నేతలు ఇప్పటికే పలు ప్రయత్నాలు చేసిన సఫలం కాదలేదని తెలిసింది. తన సమస్యలను పలు సార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుపోయిన పట్టించుకోలేదని, ఇపుడు ఎన్నికలు వస్తుండడంతో మళ్లీ బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తున్నారని జడ్పీటీసీ దంపతులు అంటున్నారు. పార్టీకి రాజీనామా చేయడం ఖాయమని వారు అధికారపార్టీ నేతలకు స్పష్టం చేసినట్లు తెలిసింది. అధికారపార్టీకి రాజీనామా చేసిన అనంతరం వారు ఏ పార్టీలోకి వెళ్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బీజేపీ, బీఎస్పీ నేతలు ఇప్పటికే ఆ దంపతులను కలిసినట్లు తెలిసింది. ఏ పార్టీలో చేరాలనే విషయం మాత్రం వారు బహిర్గతం చేయడం లేదని తెలుస్తోంది. కానీ ఒక జాతీయ పార్టీలో చేరేందుకు వారు ఇప్పటికే నిర్ణయించుకున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం అధికారపార్టీకి రాజీనామా చేసిన వెంటనే హైదరబాద్‌కు తరలనున్నట్లు సమాచారం. కాగా ఈ విషయమై జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ నీరటి సత్యనారాయణను వివరణ కోరగా అధికారపార్టీకి రాజీనామా చేసేది వాస్తవమేనని అన్నారు. ఏ పార్టీలో చేరాలనే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

ఆదిలాబాద్‌లో సూపర్ స్టార్ ది గ్రేట్ ఖలీ సందడి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డబ్ల్యూడబ్ల్యూఈ సూపర్ స్టార్ 7.3 అడుగుల ఎత్తుగల ది గ్రేట్ ఖలీ గురువారం జిల్లా కేంద్రంలో సందడి చేశారు. తిర్పెల్లిలో గల మహాలక్ష్మి గణేష్ మండలి అధ్యక్షుడు ఆదిత్య ఖండేష్కర్ ఆధ్వర్యంలో చేపట్టిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ అభిమాన రెజ్లర్ ఖలీని చూడటానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అంబేద్కర్‌చౌక్ నుండి చేపట్టిన వినాయక నిమజ్జన శోభాయాత్రలో ది గ్రేట్ ఖలీ పాల్గొన్నారు. సెల్ఫీలు, ఫొటోస్ దిగేందుకు జనం ఎగబడ్డారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

- పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో గురువారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా కొనసాగింది. పట్టణంలో 200కు పైగా గణేష్ విగ్రహాలు ప్రతిష్టించగా, గురువారం ఉదయం నుండే పట్టణంలో సందడి నెలకొంది. అన్ని మండళ్ల వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గణేష్ మండళ్ల వారు ట్రాక్టర్లలో గణేష్ విగ్రహాలను పెద్దవాగుకు తరలించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గణేష్ మండళ్ల వారు చేపట్టిన కార్యక్రమాలు ఆకర్షించాయి. చిన్నలు, పెద్దలు, పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరు గణేష్ శోభాయాత్రలో పాల్గొని రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ శోభాయాత్ర అర్ధరాత్రి వరకు కూడా కొనసాగుతూనే ఉంది. ప్రతీ ఏటా విగ్రహాలను మున్సిపల్ పంప్‌హౌజ్ సమీపంలోని పెద్దవాగులో నిమజ్జనం చేస్తారు. పెద్దవాగు వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పంప్‌హౌజ్ నుండి పెద్దవాగు వరకు రోడ్డు నిర్మాణంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. విగ్రహాలను పెద్దవాగులో నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్‌ను అందుబాటులో ఉంచారు. మున్సిపల్ ఛైర్మన్ సద్దాంహుస్సేన్, కమిషనర్ అంజయ్య, డీఈ రమాదేవి తదితరులు మధ్యాహ్నం ఏర్పాట్లను పర్యవేక్షించగా, సాయంత్రం జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, డీఎస్పీ కరుణాకర్‌లు నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కాగా శోభాయాత్ర సందర్భంగా పట్టణంలో పలు పార్టీలు, సంస్థలు ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాయి. స్థానిక లారీ చౌక్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేయగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పాల్గొన్నారు. అదేవిధంగా వసుంధర డిగ్రీ కళాశాల సమీపంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఎన్టీఆర్ చౌక్ సమీపంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు ప్రసాదం పంపిణీ చేపట్టారు.

వినాయకునికి మంత్రి పూజలు

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని ఒకటో నెంబర్ వినాయకుడి నిమజ్జన శోభాయాత్రను రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక మండలి సభ్యులతో కలిసి నృత్యం చేశారు. సొంతంగా ట్రాక్టర్లు కొంతసేపు నడిపారు. శాంతియుతంగా నిమజ్జన యాత్రను నిర్వహించుకోవాలని సూచించారు. మంత్రి వెంట కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి హాజరైన డీఎస్పీ

జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని కాలనీలో పదో నెంబర్ గణనాథుడికి నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా డిఎస్‌పి గంగారెడ్డి హాజరయ్యారు. గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ అధ్యక్షులు భవాని, మేడారం కళ్యాణ్, ముఖేష్, ఎన్. శ్రీనివాస్, విష్ణుబద్రి సతీష్‌తో పాటు కాలనీ కమిటీ సభ్యులు డీఎస్పీకి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతియుతంగా పండుగలను చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కాలనీవాసులకు సూచించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

శిలాఫలకాలు ఎన్నికల స్టంటే...

- ఐదేళ్ల క్రితం వేసిన శిలాఫలకాల సంగతేంటి ?
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రతీ సారి ఎన్నికలకు ముందు అధికారపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం పరిపాటిగా మారిందని, ఇది కేవలం ఎన్నికల స్టంటేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు విమర్శించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018, ఆగష్టు 30న అప్పటి మంత్రి జోగు రామన్న, స్థానిక ఎమ్మెల్యే కోనప్పలు నియోజకవర్గంలో పర్యటించి రూ. 139 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేశారన్నారు. ఈ శిలాఫలకాలు నేటికీ అలంకారప్రాయంగానే మిగిలాయన్నారు. బెజ్జూరులో రూ. 7 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే ఇప్పటి వరకు కనీసం ఏడు రూపాయలు కూడా దానికి ఖర్చు పెట్టలేదని విమర్శించారు. అప్పుడు శంకుస్థాపనలు చేసిన వాటిలో కేవలం మూడు పనులు మాత్రం పూర్తయ్యాయని, ఇవి కూడా కేంద్ర ప్రభుత్వ నిధులేనని తెలిపారు. బెజ్జూరు మండలం కమ్మర్‌గాం-దిగిడ వంతెన నిర్మాణానికి కేంద్ర నిధులు రూ. 18 కోట్లు, కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లి వాగు వంతెన నిర్మాణానికి పీఎంజీఎస్‌వై నిధులు రూ 5 కోట్లు, బారెగూడ-కుకుడ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్లను నక్సల్స్ ప్రభావిత గ్రామం కింద పరిగణించి కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఈ మూడు పనులు తప్ప ఇతర పనులు ప్రారంభానికి నోచుకోకపోగా, కొన్ని పనులు అర్థాంతరంగా ఉన్నాయని తెలిపారు. దొంగ ప్రొసీడింగ్‌లతో ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నాడని, ప్రజలు నమ్మవద్దని కోరారు. మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్ మాట్లాడుతూ మంత్రులు నియోజకవర్గ పర్యటనకు రావడం సంతోషకరమే అయినా, గత ఎన్నికల సమయంలో వేసిన శిలాఫలకాలకు ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే యువతకు ఉద్యోగాలు దొరుకుతాయని ఆశపడ్డ తల్లిదండ్రులకు నిరాశే మిగిలిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, వీరభద్రచారి, గోలెం వెంకటేష్, మాచర్ల శ్రీనివాస్, సౌరభ్ ధాత్రక్, రణవీర్‌బిశ్వాస్ పాల్గొన్నారు.

వర్గ పోరాటాల ద్వారానే కుల నిర్మూలన సాధ్యం

నవతెలంగాణ-ఖానాపూర్

బలమైనవర్గ పోరాటాల ద్వారానే కుల నిర్మూలన సాధ్యమవుతుందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య అన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కుల నిర్మూలన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150 సంవత్సరాల క్రితమే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఏర్పాటు చేశాడని అన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా కుల నిర్మూలన, మూఢాచారాలకు, దళితులను అంటరాని మనుషులుగా, వెట్టి మనుషులుగా చూస్తున్న మనువాద, కుల వాదాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించారని అన్నారు. మహిళలకు సైతం రిజర్వేషన్లు కావాలని, మహిళలకు విద్యాభ్యాసం కోసం కృషి చేసాడని అన్నారు. తన సతీ సావిత్రిబాయి ద్వారా పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్య నేర్పించారాని తెలిపారు. ఈ క్రమంలోనే కుల నిర్మూలన చైతన్యానికి కమ్యూనిస్టు విప్లవ శక్తులు, ప్రజాస్వామిక శక్తులు, కృషి చేయాల్సిన అవసరం ఉందనీ అన్నారు. కుల పీడన అణచివేతలకు వ్యతిరేకంగా సాంఘిక ఉద్యమాలు నిర్మించాలని, చైతన్యం కలిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి మాడవి అంకుష్ రావు, మండల నాయకులు జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, అడ్డగడ్డ శంకర్, కుర్మా రాజన్న, మచ్చ శ్రీనివాస్, ఘోరిబాయ్, గొనె లచ్చన్న, సిడం సోనేరావు, ఆత్రం లాలూ, పెందూర్ మోహన్, బీమ్‌రావు, మాడవి భాదు, చందు, మచ్చ మనోహర్, ఆత్రం బీమ్ రావు పాల్గొన్నారు.

మాస్తీ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

అక్టోబర్ 4న హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన మాస్తీ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మాస్తీ సంఘం అధ్యక్షులు బుద్ధుల గంగ నర్సయ్య పిలుపునిచ్చారు. డా. అంబేద్కర్ ముని మనమడు ప్రకాష్ అంబేద్కర్, కుమురంభీం మనుమడు సోనేరావు ముఖ్యఅతిథిగా విచేస్తున్నట్టు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉపకులస్థుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో ఉపకులాలకు సముచిత స్థానం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్తీ కులస్తుల సంఘం నాయకులు దర్శనాల సాయన్న, సంఘం నాయకులు పాల్గొన్నారు.